నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
సోమవారం | జనవరి 13. 2025 | www.navatelangana.com

## ఘనంగా సుంకిరెడ్డి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ మహమ్మదాబాద్

ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సుంకిరెడ్డి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తన నివాసంలో కుటుంబీకులు,అభిమానులు మధ్య జన్మదిన వేడుకలు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో నా రెడ్డి క్రాంతికుమార్ రెడ్డి,నవతెలంగాణ డెస్క్ ఇంచార్జి భాస్కర్, రాజు, ఆంజనేయులు గౌడ్,కేశవులు,నరేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి : ఎస్సై



నవతెలంగాణ- నవాబ్ పేట

యువత క్రీడల్లో రాణించాలని నవాబ్ పేట ఎస్సై విక్రమ్ అన్నారు. ఆదివారం కుచూర్ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీల్లో భాగంగా పాల్గొనే టీం లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ప్రశాంతతను, మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.నిరంతరం క్రీడలలో పాల్గొంటే దేహ దారుఢ్యం పెంపొందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ పాగాకు గణేష్ బాబు గోవర్ధన్ గౌడ్ అమీరుద్దీన్ రాఘవేందర్ శివ విజయ్ నరేష్ శివ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బోజయ్య చారి జర్నలిస్టు యాదిలాల్ శేఖర్ రవి సుధాకర్ తదితరులు ఉన్నారు.మొదటి బహుమతి పది వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా 5000 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.చౌడూర్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు.

## జేకే ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ -నవాబ్ పేట

సంక్రాంతి కానుకగా జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించి మొదటి రెండవ మూడవ బహుమతులు ప్రదానం చేయనున్నామని జేకే ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహ చారి సుధాకర్ చారి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో తమ ప్రతిభను మరింత మెరుగు పరుచుకోవాలనే ఉద్దేశంతో తమ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశామని చెప్పారు.దీంతో పాటు గ్రామంలో ఉన్న పేదలకు సంక్రాంతి కానుకగా మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు, వృద్ధులకు గత నెల మాదిరిగా ఫించన్లు పంపిణీ చేశామని తెలిపారు.నేడు పేదింటి కుటుంబానికి కిరాణా సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు.మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహి ంచడం జరిగుతుందన్నారు.కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ



నవతెలంగాణ నవాబ్ పేట..

యువతకు స్ఫూర్తి ప్రదాత,చైతన్య మూర్తి,దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహామనిషి స్వామి వివేకానంద అని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి అన్నారు.ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేసి ఆ మహనీయనికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం" జాతీయ యువజన దినోత్సవం" సందర్భంగా యువజన ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని ఆయన యువతకు ఇచ్చిన మార్గదర్శకాలు సందేశాలను నేటికీ ఆదర్శంగా తీసుకుని పాటిస్తున్నారు అని అన్నారు. 100 ఏళ్ల క్రితమే భారతీయ సనాతన ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు వివేకానంద స్వామి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ రవిందర్ రెడ్డి నవపేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,విగ్రహ దాత బీజేపీ నాయకులు మేకల వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ ఇందిరాదేవి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,కిట్టప్ప దొర రాజుపటేల్ శేఖరయ్య శ్రీరాములు గుప్తా రామకృష్ణ గుప్త కోట్ల రాజేష్ భూపాల్ రెడ్డి కొల్లి నర్సింహులు యువత అధ్యక్షుడు నీలకంఠం మెండె లక్ష్మయ్య మెండె అంజయ్య వైభవ్ రఘు దేవని ఆనంద్ మాదరి రఘు గణేష్ చారి ఎరుకల రాము బంక వెంకటయ్య బంక ఆంజనేయులు శివ కుమార్ తిరుపతయ్య రఘువీర్ జాను నాయక్ శంకర్ నాయక్ శ్రీనివాస్ యాదవ్ సురేష్ పలువురు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుమలనాథ స్వామి కళ్యాణం

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవెల్లి గుట్టపై వెలసిన తిరుమలనాథ స్వామి కళ్యాణోత్సవం పెద్దరేవెల్లి గుట్టపైన అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ చైర్మన్ సాధు వెంకట్రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో తిరుమలనాథ కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి నలుమూలల నుండి అధిక సంఖ్యలో జనం హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

నవతెలంగాణ జడ్చర్ల

స్థానిక స. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, జడ్చర్ల లో స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) ని ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. సదాశివయ్య ఆధ్వర్యంలో కళాశాలలో ని వివేకానంద విగ్రహాన్ని పూలతో అలంకరించారు. విగ్రహ దాత శ్రీ అనంత వెంకట్రామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు.కార్యక్రమంలో నిర్వాహ కుడు డా. సదాశివయ్య ,విగ్రహ దాత శ్రీ అనంత వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్ సతీష్ కుమార్, అధ్యాపకులు డా. సదాశివయ్య వెంకట్ రెడ్డి, రామకృష్ణ, వాలంటీర్ లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

నవతెలంగాణ-మహబూబ్ నగర్



బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ బాలబాలికల్లో క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని ప్రతిభాను వెలికితీయడానికి బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం కబడ్డీ,కుర్చీ,రన్నింగ్ చెంచా,డ్రాయింగ్ తదితర పది రకాల పోటీలను నిర్వహించామన్నారు.ఇందులో సుమారు 60 మంది వరకూ క్రీడాకారులు యువతి, యువకులు, బాలబాలికలు హజరైయారని తెలిపారు.క్రీడా పోటీల నిర్వ హణలో కిల్లె గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి, ఏ.రాములు, వీరాంజ నేయులు రాందాస్, పద్మసుశీల, ప్రశాంత్,చంద్రకాంత్, రాజ్‌కుమార్ లక్ష్మణ్ ,భాస్కర్, భారత్ ,శీనివాస్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన బీఆర్ఎస్

- రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే
- బీఆర్ఎస్‌ను వంద మీటర్ల లోతులో బొంద పెట్టాలి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి
- తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



నవ తెలంగాణ మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ లక్షల కోట్ల రూపాయలు తెచ్చి ఈ రాష్ట్ర ప్రజలను అప్పుల్లో ముంచారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని బిజనపల్లి ,తిమ్మాజీపేట మండల సమీపంలో ఉన్న మార్కండేయ లిఫ్టును ఇతర సబ్ స్టేషన్లను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి త కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు మార్కండేయలిఫ్టును అట్టహాసంగా మొదలుపెట్టి నాలుగు కోట్లు మాత్రమే ఇచ్చారని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 83 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని ఆయన అన్నారు. పది సంవత్సరాలపాటు టిఆర్ఎస్ రాగడాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన కార్యకర్తలను అక్కున చేర్చుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రైతు భరోసా రేషన్ కార్డులను ఈనెల 26 నుండి ఇస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ అందజేసి 48 లక్షల కుటుంబాలకు వెలుతురు నింపామని ఆయన అన్నారు. భరోసా తో పాటు వ్యవసాయ తన కూలీలకు ఒక్కో కుటుంబానికి 12,000 ఇచ్చి మాట నిలబెట్టుకుంటామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకసారి పరిశీలిస్తే నాగార్జునసాగర్ మొదలుకొని శ్రీశైలం జూరాల నెట్టెంపాడు కోయిల్ సాగర్ బీమా వంటి పథకాలను కాంగ్రెస్ చేపట్టిందేనని గుర్తు చేశారు. మరో రెండు నెలల్లో రాబోతున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.





మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రానికే కాదు ఈ దేశానికే కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని కొనియాడారు. 16 లక్షల ఆదాయం వచ్చిన తెలంగాణలో 8 లక్షల అప్పులు చేసి అభివృద్ధి నిరోధకులుగా బీఆర్ఎస్ మారారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన పిఆర్ఎస్ రెండు లక్షల రుణమాఫీ చేయడానికి పదేళ్లు పట్టిందని కాంగ్రెస్ వచ్చిన ఏడాది లోపే రెండు లక్షల రుణమాఫీ చేశామని ఆయన దీ మా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన చేసిన బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లా డుతూ 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని పది నెలల్లోనే చేసి చూపెట్టామని ఆయన అన్నారు. రైతులకు నిరంతరం విద్యుత్తు సరఫరా కావా లంటే సబ్ స్టేషన్ లో అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సబ్ స్టేషన్ల కొరతను తీర్చడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ చెప్పింది చేస్తుంది చేసేది చెప్తుందని ఏడాది పాలన రుజువు చేసిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో నిర్మించబోయే రిజర్వాయర్లో ఎర్రవల్లి ఎర్రవల్లి తండా ముంపుకు గురి కాకుండా సామర్థ్యాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు. వనపర్తి నాగర్ కర్నూలు మాదిరిగానే కల్వకుర్తిలో సైతం సబ్ స్టేషన్లు మంజూరు చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరక సహకరించాలని కోరారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉన్నత విద్య అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కల్వకుర్తిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంటు సభ్యులు మల్లురవి మాట్లాడుతూ... 7000 ట్రాన్స్‌ఫార్మర్లు 36 కోట్ల మెటీరియల్ తో నాణ్యమైన విద్యుత్తుకు సహకరించడం కాంగ్రెస్ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. వనపర్తి లోను విద్యుత్తు మెటీరియల్ కోసం 40 కోట్లు విడుదల చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ కూచు కుళ్ళ దామోదర్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 5 లో 110.35 లకలతో నిర్మించనున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, అనంతరం రామకృష్ణ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న మన మహబూబ్ నగర్ నియోజక వర్గంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కాలనీలో నిరుపయోగంగా ఉన్న పార్క్ ను అభివృద్ధి చేయాలని ముడా చైర్మన్ గారికి ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కాలనీ లో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ బ్యాటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ కోరమోని వనజ, డీసీసీబీ వైస్



చైర్మన్ కోరమోని వెంకటయ్య, అనుపటి రామస్వామి, కొత్త కిరణ్, సిహెచ్ జ్యోతి , శ్రీనివాసులు, రమేష్, రామకృష్ణ , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- హన్వాడ మండల సీపీఐ(ఎం) కార్యదర్శి లక్ష్మయ్య

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని హన్వాడ మండల సీపీఐ(ఎం) కార్యదర్శి లక్ష్మయ్య కోరారు కోరారు. ఆదివారంరాష్ట్ర మహాసభల జయప్రదం కోసం హన్వాడ మండలం తిరుమలగిరి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇల్లు ఇల్లు తిరిగి మాస్ పండు క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ, రైతులకు కూలీలకు ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుందని, ఢిల్లీలో రైతులు గిట్టుబాటు ధర కోసం పోరాటం చేస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు సమస్యలు పరిష్కరించకుండా రైతు ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేస్తుందని ఉన్నారు. ప్రతి వస్తువు పైన జీఎస్టీ వసూలు చేయడం వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా యన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మధ్య కులం మతం పేరుతో చిచ్చులు పెడుతుందన్నారు. గ్రామ కార్యదర్శి రాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఏ విధంగా ఎన్నికల ముందు రైతు భరోసా 1500 రూపాయలు ఇస్తామని, 1200 రూపాయలు ఇవ్వడం దారుణం అన్నారు. కావున రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై చర్చించి, ఉద్యమాలు నిర్వహించడానికి సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర మహాసభ లలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. కావున రాష్ట్ర మహాసభలో జయప్రదం కోసం ప్రతి ఒక్కరి తమ తోచిన సహాయం చేసి సహకరించాలని కోరగా, రైతులు కూలీలు స్పందించి సహాయం చేశారుఈ మాస్ పండు క్యాంపన్లో మండల నాయకులు రేఖమయ్య, బాలయ్య వి వెంకటయ్య తాటిపర్తి రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలి: కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధి కారులు సన్నద్ధం కావాలని, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి,గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాల ముఖ్య ఉద్దేశాలు,విధి విధానాలు క్షేత్ర స్థాయి పరిశీలన,గ్రామ సభలు నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై జిల్లా అధికారులు,మండల నోడల్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ లు,ఎం.పి.డి. ఓ లు,తహశీల్దార్ లు,డి.టి.లు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,ఎం.పి. ఓ.లు, ఏ.పి.ఓ.లు, ఈ. సి.లు,ఎం.పి. ఓ.లు,గృహ నిర్మాణ డి. ఈ.లు, ఏ. ఈ.లతో రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు,రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి ఈనెల 10న హైదరాబాద్ లోని సచివాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం లో నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు.



ఈ నెల 26( గణతంత్ర దినోత్సవం)న ప్రభుత్వం పేదల కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన గ్రామ సభల నిర్వ హణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహి ంచేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని మండల నోడల్ అధికారులను, ఎంపిడిఓలు, తహశీల్దార్ మండల వ్యవసాయ అధికారులు,గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. గ్రామ స్థాయిలో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయి పరిశీలన లో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ఎంపిక చేసిన అర్హులైన ముసాయిదా జాబితా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ,వార్డ్ సభలలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని ,గ్రామ సభలలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 10 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించార.ఈ నెల 21 నుండి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు.

రైతు భరోసా : రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని,రెండు విడతలుగా 6000 రూ.లు చొప్పున డి.బి.టి పద్ధతి లో సాయం అందించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి (ధరణి) పోర్టల్లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందుతుందన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుండి తొలగించాలని అన్నారు. ఇందుకు మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,డి.టీసిపిలే అవుట్ లు,పెండింగ్ లేఅవుట్ లు పరిశీలించాలన్నారు. ముసాయిదా జాబితాను గ్రామ సభలో చదివి వినిపించి ఆమోదం పొందాలని అన్నారు. ముసాయిదా జాబితాను గ్రామసభ/ వార్డు సభలో ప్రదర్శించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారని, ఆమోదించిన లబ్ధిదారుల జాబితాను మండల /మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు .సమావేశంలోరెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,ఆర్డీవో నవీన్, జెడ్పి సీఈవో వెంకట రెడ్డి, డిఆర్డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా నవతెలంగాణ పత్రిక

- ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సుంకిరెడ్డి సతీష్ రెడ్డి



నవతెలంగాణ-మహమ్మదాబాద్

నవతెలంగాణ దినపత్రిక సమాజంలోని వాస్తవాలను కళ్లకు కట్టినట్టు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తుందని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూట్ మేంబర్,మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సుంకిరెడ్డి సతీష్ రెడ్డి అన్నారు.ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తన నివాసంలో నవతెలంగాణ 2025 క్యాలెండరును ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తుందని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. మానవీయ కోణంలో కథనాలను ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజల అధికారుల మన్ననాలను పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో నారెడ్డి క్రాంతి కుమార్ రెడ్డి,నవతెలంగాణ డెస్క్ ఇంచార్జి బుర్రి భాస్కర్,కేశవ్,నరేందర్,పాండు నవతెలంగాణ విలేకర్లు రాజు,ఆంజనేయులు గౌడ్, శ్రీను పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఆస్పత్రి అభివృద్ధి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం చేపట్టే శ్రమదానం కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఈరోజు జరిగిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం చూసి అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ముడా , మున్సిపాలిటీ లో నుంచి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాస్త శ్రద్ధ చూపించి ఉంటే ఇంత సమస్యలు జఠిలం అయ్యి ఉండేది కాదని ఆయన మండిపడ్డారు. కచ్చితంగా శానిటేషన్, డ్రైనేజ్, నిరుపయోగంగా ఉన్న పాత సామాగ్రి లను తొలగించడం వంటి కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆరు నెలల్లో ఆసుపత్రి ని మెరుగుపరిచి ఆసుపత్రి లో మెరుగైన సేవలు అందించే విధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద ప్రజలకు ఎందరికో ఉపయోగపడే ఈ ఆసుపత్రి ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆసుపత్రి అభివృద్ధికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రతి నెల 1 వ తేదీ ,15 వ తేదీన ఆసుపత్రి లో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి మున్సిపల్ చైర్మన్, ముడా చైర్మన్ ఇద్దరు పర్యవేక్షణ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి లో విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించమని కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, హాస్పిటల్ సూపరి ంటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సిహెచ్ఓ రాము నాయక్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ , నాయకులు రాములు యాదవ్, ఫయాస్, మోయిస్, లీడర్ రఘు, కౌన్సిలర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగసాలలో సంక్రాంతి క్రీడలు



నవతెలంగాణ- జడ్చర్ల

.జడ్చర్ల పట్టణ పరిధిలోని నాగసాల నాగసాల, కిష్టం పల్లి గ్రామాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు చెంచా గొట్టి కుర్చీలాట తాడు ఆట, యువకులకు కబడ్డీ ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆ యొక్క క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి మూడవ బహుమతులను ఇచ్చారు. ముఖ్య అతిథులుగా వార్డ్ కౌన్సిలర్.. నవనీత కొండల్.. రైతు సంఘం జిల్లా నాయకులు ఏ రాములు పాల్గొని మాట్లాడుతూ క్రీడలు అనేవి ప్రజలతో సంబంధాలను మెరుగుపరిచే విధంగా, మనుషుల్లో మనోధైర్యాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి జగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా వ్యాప్తంగా యువకుల్లో మహిళల్లో విద్యార్థినీ విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ఈ క్రీడలను గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. జడ్చర్ల మండలంలోని నాగసాల, కిష్టం పల్లి, బూరుగుపల్లి, గంగాపూర్, లింగంపేట్, చిన్న ఆదిరాల గ్రామాలలో ఈ యొక్క సంక్రాంతి క్రీడలను నిర్వహించబోతున్నామని తెలిపారు .కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘం ఆర్ నర్సింలు, ప్రభావతి ,మల్ల స్వామి, పిటి మాస్టర్లు రాములు, రవినాయక్ ,ఐద్వా మహిళా సంఘం నాయకురాలు నాగలక్ష్మి ,జ్యోతి ,సంధ్యా రాణి ,సీఐటీయూ నాయకులు గగరిన్ జ్యోతి శారద జంగమ్మ వ్యవ సాయ కార్మిక సంఘం మండల నాయకులు ఈర్లపల్లి యాదయ్య సుందరమ్మ మణెమ్మ అంజనమ్మ సువార్త, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు లక్ష్మీదేవి ,శంకర్ ,నరేందర్ యాదవ్ విజయేందర్ రెడ్డి ఉన్నారు.

## యువత క్రీడా రంగంలో ముందుండాలి

నవతెలంగాణ- నవాబ్ పేట..

యువత క్రీడా రంగంలో ముందుండాలని వివేకనందుని ఆదర్శంగా తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నాయక్ పిలుపు నిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని బట్టోని పల్లి గ్రామ పంచాయతీలో శ్రీ సేవాలాల్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.లంబాడి యువతలో ఎంతో మంది క్రీడల పట్ల నైపుణ్యం గల వారు ఉన్నారని వారి నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, నాయకులు లక్ష్మీ నరసింహ రాజు,వాసు యాదవ్, లింబియా నాయక్, భగన్ నాయక్, వెంకట్రావు తారాసింగ్,భాషా నాయక్ లక్ష్మణ్ నాయక్, నిర్వాహకులు రవీందర్, నాను లాల్ నాయక్,పాండు నాయక్ భాస్కర్ నాయక్,రంగా నాయక్, బాబ్యానాయక్,మోతిలాల్ నాయక్, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**నవతెలంగాణ పెబ్బేరు**

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కంచిరావుపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ కేపీఎల్ క్రికెట్ పోటీలను పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత ఫిట్ గా ఉంటేనే దేశ భవిష్యత్తు మంచిగా ఉంటుందని అందరూ సమయం ను పాటించి ఎలాంటి గొడవలు జరగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ పోటీలు జరుపుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, రాములు యాదవ్, రాములు, శ్యాంసుందర్ గౌడ్, గంధం బాలచందర్, సుదర్శన్ గౌడ్ జైపాల్ రెడ్డి, గంధం నాగరాజు, బత్తుల కోటేశ్వర్ గౌడ్, కే రాము, యాదగిరి, రాము, గ్రామ క్రికెట్ క్రీడాకారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక జన్మదిన సంబురాలు



**నవతెలంగాణ -ఆత్మకూరు**

,ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలో, ఆదివారం సాయంత్రం ఇందిరా గాంధీ చౌక్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటం ఏర్పాటు చేసి పూల దండ వేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు యువజన సంఘం అధ్యక్షులు ఎస్ వంశీ, షబ్బీర్, వెంకటన్న, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను రావుల పరామర్శ



**నవతెలంగాణ పెబ్బేరు**

పెబ్బేరు పట్టణం లోని మున్సిపల్ చైర్ ర్సన్ కరుణశ్రీ సాయినాథ్ మామ ఎద్దుల రాములు రెండురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలిసిన మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్ర శేఖర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఆయన అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు చేసిన సేవలను కొనియాడారు. గతం లో ఆయన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా కూడా పోటీలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు.ఈ ఏరియా లో గుంపు మేస్త్రి గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు అని ఎంతో మందికి ఉపాధి కూడా కల్పించారన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, రావుల అభిమానులు సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

## ఉమ్మడి మండలాల క్రికెట్ పోటీలు ప్రారంభం.

**నవతెలంగాణ -ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణంలోని సోమసాగర్ బీసీ కాలనీ నందు ఆత్మకూరు అమరచింత ఉమ్మడి మండలాల క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమైనాయి. ఇది పోటీలను మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాస్ ప్రారంభించారు. ఆటలలో గెలుపోవటంలో సహజంగా తీసుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 10వేలు, ద్వితీయ బహుమతిగా 6,000 రూపాయలు కేటాయించినట్లు బీసీ కాలనీ యువజన సంఘ నాయకులు తెలిపారు.

## యువత దేశం కోసం పనిచేయాలి

**నవతెలంగాణ- వీపనగండ్ల**

యువత దేశం కోసం పనిచేయాలని చిన్నంబాయి మండల ఎస్సై జగన్మోహన్ అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి ఎస్సై పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి రజిని బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ,రిటైర్డ్ ఉపాధ్యాయ ఈశ్వర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

## యువత క్రీడల్లో రాణించాలి



**నవతెలంగాణ- పెబ్బేరు**

పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో ఆదివారం ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది కావలిగోవింద్, వాడ శ్రీనివాస్ యాదవ్ రామకృష్ణ యాదవ్‌తో కలిసి వాల్మీకి మహర్షి, విగ్నేశ్వరా, క్రికెట్ టీం లను బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం కావలి గోవింద్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యతను పొంది క్రీడారంగంలో కూడా రాణించాలని గ్రామీణ ప్రాంతం క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు చూపి భవిష్యత్తులో ఇలాంటి రంగాలలో అత్యంత స్థాయికి ఎదిగి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్వచందు, కుర్వకిషోర్, కుమ్మరిశంకర్, జాలివాలశివ, వాడ శ్రీను, గువ్వల రాముడు, మన్యం, క్రికెట్ ఆర్గనైజర్స్ బన్నీ, సతీష్, అభినయ్, తరుణ్, పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రకునికి ఎమ్మెల్యే ఆశీర్వదం

**నవ తెలంగాణ- ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణంలోని పదో వాడికి చెందిన యూనిస్ ఈనెల 18న ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రయాణం విజయవంతం కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరమేష్, రహమతుల్లా, షబ్బీర్ ,అన్వర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే అవసరం

**పెబ్బేరు :** ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు కుంగ్-ఫూ, కరాటే అవసరమని మాజీ రాజ్యసభ సభ్యులు వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం తమ ఇష్టాదేవమైన బీచుపల్లి ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు అనంతరం పెబ్బేరులో ఇటీవల ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన, బెస్ట్ ట్రైనర్ అవార్డు గ్రహీత కుంగ్- ఫూ కరాటే మాస్టర్ నలవాల విజయ్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయ్ ఒక గ్రామీణ ప్రాంతంలో పుట్టి హైదరాబాద్ నగరంలో యుద్ధ విద్య నేర్చు కుని తనలో ఉన్న విద్యను 10 మందికి నేర్పాలని సదుద్దేశంతో గత 25 సంవత్సరముల నుంచి పట్టణ ప్రాంతాలలోనే కాక గ్రామీణ ప్రాంతాలలోని అనేక మంది విద్యార్థినీ విద్యార్థులకు కుంగ్ - ఫూ, కరాటే యుద్ధ విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికై బెస్ట్ ట్రైనర్ అవార్డు అందుకున్న మాస్టర్ విజయ్ ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు రాశేఖర్, శ్రీవారి సేవకులు సీతార వెంకటేశ్వర్లు, వడ్డే రమేష్, సందీప్ రెడ్డి, వేణు, కిషోర్ కుమార్ రెడ్డి, పరిపూర్ణాచారి, రాజు, నరసింహ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్, ఫుట్ బాల్ పోటీలను ప్రారంభం

**నవ తెలంగాణ- వనపర్తి రూరల్**



వనపర్తి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీ లేదు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న నాటి నుండే చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సాహం ఇవ్వాలని క్రీడల వలన దేహ దారుఢ్యం సమకూరడం తో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలో క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి కౌన్సిలర్లు, చీర్ల సత్యం సాగర్, వెంకటేష్, విభూది నారాయణ, నక్క రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గదుల నిర్మాణానికి గ్రహణం..!

- నిలిచిన నిధులు, నిర్మాణాలు
- విద్యార్థులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని పాలకులు

**ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గదులు నిర్మాణానికి గ్రహణం పట్టింది. దీనితో విద్యార్థులకు,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుగత ప్రభుత్వం 2022 లో "మన ఊరు మనబడి" పథకం కింద, పాఠశాలల మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణ కోసం కొన్ని పనులు ప్రారంభమైనవి. ప్రారంభమైన వాటిలో చాలా వరకు పూర్తి కాలేదు. నిధులు కొరత ఉన్నట్లు, నిధులు మంజూరు చేయకపోవడం పనులను నిలుపుదల చేసినట్లు అధికారులు తెలిపారు.**



**నవతెలంగాణ- ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గదులు నిర్మాణానికి గ్రహణం పట్టింది. దీనితో విద్యార్థులకు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాల చాలా పురాతనమైనది ,ఇదివరకు ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగింది. ఈ పాఠశాలలో ఇదివరకు చదివిన వారు చాలామంది ఉన్నత స్థానంలో ఉన్నారు. వారంతా ఇప్పుడు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తే, పాఠశాల అభివృద్ధి పథంలో నడిచే అవకాశం ఉంది. గత ప్రభుత్వం 2022 లో "మన ఊరు మనబడి" పథకం కింద, పాఠశాలల మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణ కోసం కొన్ని పనులు ప్రారంభమైనవి. ప్రారంభమైన వాటిలో చాలా వరకు పూర్తి కాలేదు. నిధులు కొరత ఉన్నట్లు, నిధులు మంజూరు చేయకపోవడం పనులను నిలుపుదల చేసినట్లు అధికారులు తెలియజేస్తున్నారు.రేకుల షెడ్డు లోనే వంటలు ఇది పాఠశాల యందు కనీసం వంటగాది కూడా లేకపోవడంతో పాఠశాల గదులకు పక్కనే రేకులు అడ్డం పెట్టుకొని రేకుల షెడ్డులోనే వంట చేయటం కొనసాగిస్తున్నారు.

### త్వరగా పాఠశాలలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి : రాము



నా కూతురు ఇదే పాఠశాలలో గత కొంతకాలంగా చదువుతున్నది. అయితే ఎట్టి పాఠశాల కొత్త నిర్మాణం కోసం పాతది పడగొట్టడం జరిగింది. అటు పాతదిలేక, కొత్త నిర్మాణం పూర్తికాక లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున త్వరగా నిర్మాణం పూర్తి చేయాలి.

### విద్యార్థుల సంఖ్య తగ్గింది

పాఠశాలలో గదుల కొరత వలన పాత భవనం కూల్చిన సందర్భంలో కొన్ని రోజులు సమీపంలో గల అంగన్వాడి కేంద్రం నందు కేవలం ఒక గదిలో కొన్ని రోజులు పాఠశాల కొనసాగడంతో, విద్యార్థులు పాఠశాల వదిలి వెళ్ళిపోయారు. విద్యార్థుల సంఖ్య తగ్గింది. ప్రస్తుతం ఐదో తరగతి వరకు రెండు గదులు ఉన్నాయి, ప్రభుత్వం చొరవ తీసుకొని గదులను నిర్మాణం పూర్తి చేయాలి.

బి వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు

### పాఠశాలలో ముగ్గురు పిల్లలే చదువుతున్నారు



ముగ్గురు పిల్లలు ఇదే పాఠశాలలో చదువుతున్నారు, పాఠశాల నిర్మాణం పూర్తి చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది ,కావున నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నాను.

చంద్రబాబు, గ్రామస్తుడు

### నిధులు మంజూరు లేకపోవడంతో నిర్మాణాలు నిలిచినవి"



"మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు చేయక పోవడం తో పూర్తి చేయలేకపోతున్నాం, ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తే నిర్మాణాలు పూర్తి చేస్తాం"

బిబాలరాజు ,ఎంఈఓ, ఆత్మకూరు.

### "ప్రభుత్వం పట్టించుకోవాలి"



పాఠశాలలో ఐదు తరగతి లకు రెండు గదులు ప్రస్తుతం విద్య కొనసాగుతుంది. ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది కావున పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

బి.పద్మ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్.

# సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

- గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- యువకులు క్రీడల్లో రాణించాలి డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్
- ప్రజా సంఘాల,వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో క్రీడలు



**నవతెలంగాణ వనపర్తి రూరల్**

సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను ప్రజలు జరుపుకుంటారని, సరదాల సంక్రాంతిగా కూడా ఈ పండుగను భావిస్తారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసం ఉంటున్న మహిళలు ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి కృప, మూడవ బహుమతి జ్ఞానేశ్వరి లకు అందజేశారు. వీరితోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక మహిళకు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జమీర్ , సీనియర్ నేత సర్దార్ ఖాన్ , మండ్ల రాజు, బలరాం వెంకటేష్, జర్నలిస్ట్ నిరంజన్, గన్నోజు రవికుమార్ చారి, విష్ణుసాగర్, సురేందర్ బాబు, అన్వర్, సాయిలీల, ఖాజా అజ్జు, మోనాచారి, గోపాలకృష్ణ, నరేందర్, వినోద్ చారి, న్యాయ నిర్నేతలుగా ఏ.లక్ష్మి, బుచ్చమ్మ, సునీత, నారాయణమ్మ, కవిత, రేణుక, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

**పానగల్ :**గ్రామీణ ప్రాంతంలో యువకులు క్రీడాలో రాణించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉధ్యక్షులు మహేష్ అన్నారు. మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మహేష్ ఆదివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువకులకు క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడారంగానికి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో కనుమలు అవుతున్న క్రీడలను బయటికి తీసుకురావడానికి ఉద్దేశంతో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు గ్రామంలో 42 సంవత్సరాల నుంచి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో







డివైఎఫ్ఐ నాయకులు కమలాకర్ కాజా చంద్రశేఖర్ వెంకటయ్య భగత్ లక్ష్మణ్ గౌడ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

**ముగ్గుల పోటీలకు అతిథిగా సింగిరెడ్డి వాసంతి**

**నవతెలంగాణ - వనపర్తి రూరల్**

వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన ముగ్గుల పోటీలలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి సతీమణి వాసంతి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు మరియు సంక్రాంతి సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్, ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 29 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు ఇట్టి ముగ్గులను మహిళా ఉపాధ్యాయురాలు సుధారాణి , జనంపల్లి శ్రీదేవి, డాక్టర్ దివ్య తేజ , న్యాయ నిర్ణయితలుగా విచ్చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, విజేతలను నిర్ణయించారు. విజయ్ ప్రథమ విజేత అప్పరాల నిఖిత కు 5000రూ నగదు బహుమతి ద్వితీయ విజేత మల్లేశ్వరి కి 3000రూ నగదు బహుమతి తృతీయ విజేత కలకొండ మిత్ర కు ప్రత్యేక బహుమతి , ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ముఖ్య అతిధులు సింగిరెడ్డి వాసంతి , ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథ ఆచార్యుల చేతులమీదుగా పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమానికి జ్యోషి సంధ్య గోపాల శర్మ , అంగడి నరేందర్, ఐటీసీ డీలర్ మధుసూదన్ రెడ్డి, శ్రీవారి భోజనశాల మానస ,గంగాధర్ లు సహకరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, సీనియర్ నాయకులు నీల స్వామి, వేణు రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎం మాధవరావుపల్లి సునీల్ వాల్మీకి, విద్యార్థి సంఘం నాయకులు హేమంత్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు కడం శేఖర్, దండు శీను, యాది , వార్డు మహిళా అధ్యక్షురాలు దండు సుజాత , వెంకటేశ్వర స్వామి భక్త బృందం యువకులు, వికాస తరంగిణి సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త పద్మ, దండు చిత్ర రెడ్డి ,శ్రీనివాసులు, దండు యాది, జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ స్థాయి క్రీడా పోటీలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు**

**వనపర్తి రూరల్ :** గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు అవుతాయని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం పెద్ద మందడి మండలం పామిరెడ్డిపల్లి లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. ఈ ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిం చిందని గతంలో ఎన్నడు లేని విధంగా యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొంది ంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి , రఘు ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ లు సోలిపురం రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటస్వామి,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,జయంతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలి

**నవతెలంగాణ వనపర్తి రూరల్**

గత సంవత్సరం ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా కమిషన్ల, కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఉన్నారని ఈ ఏడాది కాలంలో 50వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలకు ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన అన్నారు .ఆదివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనపర్తి మండల ఎం ఆర్ పి యస్ ముఖ్య నాయకుల సమావేశంలో గంధం గట్టయ్య మాట్లాడుతూ ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాలని వర్గీకరణ సాధనకై వనపర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకమై ఎస్సీ రిజర్వేషన్లు సాధించే లక్ష్యంగా



మందకృష్ణ పిలుపు లో భాగమై ఫిబ్రవరి 7న గ్రామాలలో ఉన్న మాదిగల ఇండ్లకు తాళం వేసి కుటుంబ సభ్యులతో పాటుగా 1000 గొంతులు లక్ష డప్పులు సభకు పెద్ద ఎత్తున బయలుదేరెందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరుణాకర్ మాదిగ, మంద రాములు ,గజ్జల గోవర్ధన్, పరుశురాం ,కొమ్ము బాలయ్య తదితరులు ఉన్నారు.

## సమాజానికి యువత మార్గదర్శకులవ్వాలి



**నవతెలంగాణ వనపర్తి రూరల్**

స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజానికి యువత మార్గదర్శకులు అవ్వాలని వివేకానందుని ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని ఆశయాలను సాధించేందుకు యువత పాటుపడాలని ఆయన అన్నారు. ఆయన జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన ఆశ సాధన కోసం నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని ఆయన సూచించారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, శంకర్ ప్రసాద్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం ,వెంకటేష్ ,విభూది నారాయణ ,నక్క రాములు ,బి కృష్ణ, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**పెబ్బేరు :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు కే కృష్ణ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ఫుట్బాల్ టోర్నమెంట్ ను పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం.డి అప్సర్, పాతపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణ మండలంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల దగ్గర గల వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు బాలు,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన వెంట గట్టు యాదవ్ ,గంధం పరంజ్యోతి, నందిమల్ల అశోక్ ,రమేష్ గౌడ్, బండారి కృష్ణ, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి , ఉంగ్లం తిరుమల్, జాత్రు నాయక్, డి. డానియల్, స్టార్ రహీం ,సూర్యవంశం గిరి, చిట్యాల రాము జోసెఫ్ హుస్సేన్ ,హేమంత్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**నవ తలంగాణ పెబ్బేరు**

పెబ్బేరు పట్టణంలో 4 వ వార్డ్ వినాయకనగర్ కాలనీలో కావలి మాసమ్మ అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ యువ నాయకులు శివకుమార్ ఈ విషయాన్ని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసు గౌడ్ తెలియ జేయగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లారు. ఎమ్మెల్యే తక్షణ సహాయం కింద మేఘన్న అభయ హస్తం ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అంద జేయాలని సూచించారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ రాముడు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయిగౌడ్,హనుమంతు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు



నవతెలంగాణ-వంగూరు

అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా అర్హులైన వారికి కేటాయిస్తే ప్రభుత్వా నికి మంచి పేరు వస్తుందన్నారు. రుణమాఫీ రెండు లక్షలని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయని గ్రామీణ ప్రాంతాలలో సగానికి సగం ఉన్నారని గుర్తు చేశారు. ఇప్పటికే రెండుసార్లు వేయాల్సిన రైతు భరోసా చెయ్యలేదన్నారు. కౌలు రైతులకు, భూమిలేని కూలీలకు రైతు భరోసా వేసిన దాఖలాలు లేవని, కొత్త రేషన్ కార్డులు, పెంచి ఇస్తామన్న పింఛన్లు ప్రవేశపెట్టాలని కోరారు. ఒంటరి మహిళ వీడో పింఛనులు రెండు మూడు సంవత్సరాల నుంచి ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డులు పింఛన్ విషయానికి వస్తే, అర్హులైన వారికి నిరంతర ప్రక్రియగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

## రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.నరసింహ



నవతెలంగాణ-కోడేరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.15వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా పథకం ద్వారా ఏ రైతుకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాట ప్రకారం రూ.15వేలు చెల్లించి మాట నిలబెట్టుకోవాలన్నారు. రైతు భరోసా చెల్లించకపోవడంతో రైతులు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు విడతలు కలిపి ఒకేసారి రైతు భరోసా పథకం ద్వారా రూ.15వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే రెండు లక్షల వరకు రుణమాఫీ కానీ రైతులకు తక్షణమే పూర్తి రుణమాఫీ వర్తింపజేసి రైతులను రుణ విముక్తుల్ని చేయాలన్నారు.

## ఫౌండేషన్ సహకారాన్ని వియోగించుకోవాలి

- జిల్లా స్వేరోస్ కార్యదర్శి ఆర్.శివశంకర్



నవతెలంగాణ-తెలకపల్లి

విద్యార్థులు ఫౌండేషన్, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. ఆదివారం అమ్మానాన్న జ్ఞాన మందిర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, దుప్పట్ల పంపిణీ చేశారు. అమ్మ నాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ చైర్మన్ ఇ తిరుపతయ్య, వంశరాజ్ నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్, జిల్లా కళాకారుల అధ్యక్షులు అల్వాల సుల్తాన్, కిరణ్ కుమార్, పెంటయ్య, పల్లవి మాట్లాడుతూ దేశ నాయకుల సేవలను ఆదర్శంగా తీసుకొని, అమ్మానాన్న జ్ఞాన మందిర ఫౌండేషన్ ద్వారా ప్రజాసేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని తెలిపారు. పేద వర్గాల పిల్లల్ని, అనాథ పిల్లల్ని, వృద్ధులకు చేయూతనిచ్చే విధంగా ప్రతి ఒక్కరికి అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, మల్లేష్, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మ కుటుంబాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ పరామర్శ



నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండల కేంద్రంలో మూడవ అంగన్వాడీ సెంటర్‌లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న పద్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సూపర్వైజర్ బాలమణి ఆదివారం పద్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం అందించే రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె వెంట అంగన్వాడీ టీచర్లు శారదా, సువర్ణ, సరిత, పాపమ్మ, నిర్మల, షహనాజి వున్నారు.

## హన్మ్య నాయక్ స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-బిజినేపల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా బిజినపల్లీ మండల పరిధిలోని లట్టుపల్లిలో గ్రామమాజీ సర్పంచ్ హన్మ్య నాయక్ స్మారక గ్రామస్థాయి క్రికెట్ పోటీలను లట్టుపల్లి క్రికెట్ క్రీడా ప్రాంగణంలో ఆదివారం గిరిజన నాయకుడు ముడవత్ గోవిందు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి ఈ నెల 17 వరకు వివిధ టీం సభ్యులతో 10 ఓవర్లకు ముగింపు చేయనున్నట్లు తెలిపారు. చివరగా గెలిచిన మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.15వేల నగదు ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చందు లాల్, పాండు నాయక్, భారతి, వెంకటయ్య, సాలేమ్మ, శంకర్ నాయక్, శాంతి, నాయకులు గోపాల్ నాయక్, పూల్య నాయక్, శ్రీను నాయక్, చేతన్, మునిందర్, శేఖర్, రాజు నాయక్ ఉన్నారు.

## నేడు గోదా రంగనాయక స్వామి కళ్యాణం

**బిజినేపల్లి :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా రంగనాయక స్వామి అమ్మవార్ల కళ్యాణం సోమవారం సామూహికంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు తెలిపారు. కళ్యాణోత్సవానికి భక్తులు పూలు,పండ్లు, టెంకాయలు స్వామి వారికి వడి బియ్యం, పూజా సామాగ్రి తామే తెచ్చుకోవాలని తెలిపారు.

## రేపు గ్రామాల్లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఈనెల 14న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ యువ నాయకులు ఇమాన్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ముగ్గుల పోటీలో ఆసక్తిగల మహిళలు 13న గ్రామపంచాయతీ కార్యాలయంలో పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.2000, రెండవ బహుమతి రూ.1500, మూడవ బహుమతి రూ.1000 అందించడం జరుగుతుంది. అలాగే ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సిలేషన్ బహుమతి రూ.200 ఇవ్వడం జరుగుతుందని సదా అవకాశాన్ని ప్రతి మహిళ ఉపయోగించుకొని తమ ప్రతిభను చాటాలని కోరారు.

## ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన మండల నాయకులు



**వెల్దండ :** ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను ఆదివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత పెద్దయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు తక్కళ్ళపల్లి జగన్, పెరుమాళ్ళ శ్రీశైలం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



నవతెలంగాణ-తెలకపల్లి

ఆదివాసుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆదివాసుల ఎరుకల ఆరాధ్య దైవం ఏకలవ్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల, గిరిజనుల, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సంక్షేమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఐక్యత భావంతో అభివృద్ధి చెందాలని సూచించారు. మండలానికి ఐదు నూతన సబ్ స్టేషన్లు మంజూరైనట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేని జిల్లా మండల ఎరుకల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపిటిసిలు సి.శ్రీనివాస్ రెడ్డి, ఏ విజయలక్ష్మి, ఎం బాలగౌడ్, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, ఎరుకల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# మనసుపెట్టి పని చేస్తాం..

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- పాలమూరు జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటాం
- రైతులకు సాగునీరు అందిస్తాం









నవతెలంగాణ-తిమ్మాజీపేట/ బిజినేపల్లి

ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం, చేసేదే చెబుతాం, మనసుపెట్టి పని చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించి సుమారు రూ.89.41 కోట్ల నిధులతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభంతో పాటు 5 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపనలను రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. తిమ్మాజీపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రూ.3.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం బిజినపల్లి మండలంలోని శాయిన్‌పల్లి గ్రామం వద్ద బిజినపల్లి మండలంలోని 18 గిరిజన తండాలు, 5 గ్రామాల్లోని 7,310 ఎకరాల ఆయకట్టుకు సాగునీటితో పాటు ఆయా గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.76 కోట్ల 26 లక్షలతో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో 2.32 కోట్ల వ్యయంతో నిర్మించింది 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఉప విద్యుత్ కేంద్రాన్ని శంకుస్థాపన పనులను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం, చేసేదే చెబుతాం, మనసుపెట్టి పనిచేసి రానున్న ఐదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని, తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను శశశ్యామలం చేసి అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని, అదేవిధంగా మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామని తెలిపారు. ఇందుకు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో నేడు 5 విద్యుత్ ఉప కేంద్రా లను శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటి కార్యక్రమాలకి ఇప్పటికే నిధులు చేసినట్లు తెలిపారు.రూ.38వేల కోట్లతో మొదలు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఈ ఐదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12లక్షల ఎకరాలకు నీళ్లు పాటిస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఉమామహేశ్వర, చెన్నకేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు ఇవ్వదని దుష్ప్రచారం చేసిన రాజకీయ నాయకుల చెంపలు చెల్లుమనే విధంగా రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి రూ.12 వేలకు పెంచుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇవ్వబోతున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12వేలు ఇస్తామని, ఈ నెల 26 నుంచి ప్రక్రియ మొదలు కాబోతుందని ఆయన తెలిపారు. రైతులకు పంట నష్టపరిహారం చెల్లించడంతో పాటు పంట బీమా, రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తున్నారు. పైరవీలు లేకుండా, దళారుల బెడద లేకుండా అవసరం ఉన్నచోట అడిగిన రైతులకు సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వాన్నిదేనని, విద్యుత్ శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కొరకు 1912 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన సూచించారు. సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పేదలకు రూ.5లక్షలు ఇవ్వబోతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేయబోతున్నమని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలని వడ్డీ లేని రుణాలు ఏడాదికి 20వేల కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇస్తామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతంగానికి విద్యుత్ అవస రాలను తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉప కేంద్రాలను వెంటనే పూర్తి చేసి రైతాంగానికి అందుబాటులో తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయా లని, ప్రభుత్వానికి రైతాంగానికి మంచి పేరు తీసుకురచ్చేలా ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలిపారు. మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల నివారణకు నిధులను మంజూరు చేశారని, విద్యుత్ ఉప కేంద్రాలకు శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరే షన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికారులు, కాంగ్రెస్ తిమ్మాజిపేట మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, బిజినపల్లి మండల అధ్యక్షులు మిద్దె రాములు, కాంగ్రెస్ నాయకులు గంగనముని తిరుపతయ్య, శ్రీనివాస్ బహదూర్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ముబారక్, వివేక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కల్వకుర్తి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలో విద్యానగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న మహిళలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు విద్యానగర్ వార్డు కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి శ్యామల, ప్రియాంక రెండవ బహుమతి ప్రసన్న, తృతీయ బహుమతి ఎం.రాధ గెలుచుకున్నారు. మిగతా పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేశారు. మహిళా సభ్యులందరూ చైతన్య కిషోర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు గున్నమ్మ, చంద్రకళ, భాగ్యలక్ష్మి, పద్మ జయమ్మ, కృష్ణవేణి, భాగ్యమ్మ, యూటీఎఫ్ నాయకురాలు సుజాత పాల్గొన్నారు.

## గుండాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం



- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-వెల్దండ

గుండాల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుండాల ఆలయ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, యూజీడీ నిర్మాణ పనులకు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాసింగ్‌తో కలసి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేసేందుకు ముందుంటామన్నారు. అంతకుముందు గుండాల అంబా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఐకమత్యత పెంపొందుతుంది

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలతోనే యువతలో ఐకమత్యత పెంపొందుతుందని.. క్రీడల ద్వారానే శారీరక దారుఢ్య.. మానసిక ఉల్లాసం పెంపొందించడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఆర్‌పీఎల్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తన సొంత డబ్బులతో సమకూర్చిన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.

క్రీడాకారులు క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్త, పెద్దలు సుజీవన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, మాజీ యువజన విభాగం కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్, యువ నాయకులు శ్రీనివాస్ యాదవ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బైరపాగ రాజుకు బెస్ట్ ఫార్మర్ అవార్డు



**తిమ్మాజిపేట :** మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన బైరపాగా రాజు బెస్ట్ ఫార్మర్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాదులో తెలంగాణ సరస్వతి భవనంలో జరిగిన సాంస్కృతి అంతర్జాతీయ ప్రీమియర్ అవార్డ్స్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ రైతుగా రాణిస్తున్న బైరపాగరాజు బెస్ట్ ఫార్మర్ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో రిటైర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ గ్రామ భారతి ఫౌండేషన్ అధ్యక్షురాలు సూర్యకళ రవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు, రైతులు రాజును అభినందించారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ





నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి తన సొంత గ్రామమైన కొల్లాపూర్ మండల పరిధిలోని చుక్కాయిపల్లి పాఠశాల విద్యార్థులకు కానుకగా ఉచిత బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఇమాన్యుల్ హాజరయ్యారు. కొల్లాపూర్ మండలం, చుక్కాయిపల్లిలో ప్రాథమిక పాఠశాలలో గణపతి తండ్రి మాచుపల్లి కిష్టయ్య (మాజీ సర్పంచ్) 6వ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు తన స్వంత డబ్బులతో సుమారుగా రూ.20వేలు ఖర్చు చేసి పుస్తకాల బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం శోభారాణి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పట్ల ఉన్న అభిమానంతో సొంత ఊరి పట్ల ఉన్న మమకారంతో విద్యార్థుల అభ్యున్నతి గురించే ఆలోచించి బ్యాగుల పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.శంకర్, బాలాజీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవత జాతరకు పెరిగిన భక్తుల రద్దీ



**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని నాయనోనిపల్లి శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతరకు ఈ వారం భక్తుల రద్దీ పెరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి వచ్చిన భక్తులు మైసమ్మ దేవత మొక్కులు చేయించుకోవడానికి రావడంతో భక్తుల రద్దీ పెరిగింది. మైసమ్మ దేవత హుండీ ఆదాయం 1,27,57 రూపాయలు, టికెట్ల ఆదాయం 63 వేల 420 రూపాయలు వచ్చినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, ఇన్చార్జి ఈవో రామేశ్వర శర్మ తెలిపారు.

## కంప చెట్లల్లో.. కార్యాలయాల బోర్డులు

- పట్టింపులేని అధికారులు
- కనబడని కార్యాలయ బోర్డులు
- కొత్తవారికి తప్పని తిప్పలు
- తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల తీరిది



నవతెలంగాణ-బల్మూరు

'ప్రయాణ సమయాల్లో కొత్త గ్రామ మొ.. తెలియని పట్టణముమో.. రాగానే ముందుగా ఈ ఊరు ఏ ఊరు.. అంటూ ఊరు పేరు రాసున్న బోర్డుల వైపు చూడడం సహజం. సంబంధిత గ్రామానికి సంబంధించి లేదా పట్టణానికి సంబంధించి ఎలాంటి బోర్డులు లేకుంటే పోనీలే.. అంటూ సర్దుకుపోతారు. లేదా అవసరమనుకుంటే ఆగి ఎదురుపడిన వారిని అడిగి తెలుసుకుంటారు. నాటితరం వారు ముందు చూపుతోనే కాబోలు ఇలాంటి పరిస్థితులు రాకూడదని బోర్డులను ఏర్పాటు చేశారేమో. నేటి ప్రభుత్వ కార్యాలయాలకు పాఠశాలలు కళాశాలలు వంటి వాటికి విధిగా బోర్డులు ఉండాల్సిందేనని ఏర్పాటు చేసింది నిజమనే చెప్పవచ్చు. అయినప్పటికీ ఈమధ్య కాలంలో ప్రభుత్వ కార్యాలయాలు సంబంధిత బోర్డులను సైతం నిర్లక్ష్యం చేస్తున్నారదానికి నిదర్శనం మండల కేంద్రం బల్మూరులోని మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం అంటూ ఆయా గ్రామాల నుంచి కార్యాలయం పనుల పై వస్తున్న వారు చర్చించుకుంటున్న వైనం నవతెలంగాణలో.. మండల కేంద్రం బల్మూరులో మండల పరిషత్ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం బోర్డులు గత కొన్ని ఏళ్లుగా కంప చెట్లల్లో కనిపించకుండా కనుమరుగయ్యాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అచ్చంపేట-బల్మూరు ప్రధాన రహదారి పక్కనే ఈ రెండు కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్, వసతి గృహాలు, కేజీబీవీ పాఠశాల, కళాశాల, ఎస్సీ బాలుర వసతి గృహం ఎదురుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నాయి. నిత్యం మండల కేంద్రానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆయా పనుల నిమిత్తం వస్తున్న వారికి కంపచెట్లల్లో ఉన్న ఎంపీడీవో కార్యాలయం బోర్డు, కనిపించని తహసీల్దార్ కార్యాలయం బోర్డులు మాత్రమే కనిపిస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు యువకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత కార్యాలయాల ఎంపీడీవో గాని తహసీల్దారు గాని కార్యాలయం బోర్డుల వంక చూడడం లేదని పట్టించుకోవడం లేదని.. పట్టింపు ఉన్న అధికారులు అయితే బోర్డులు బాగు చేయలేరా అంటూ చర్చించుకుంటున్నారు. కార్యాలయం పనులపై కొత్తగా వచ్చిన వారికి ఏది రెవెన్యూ కార్యాలయమో ఏది ఎంపీడీవో కార్యాలయమో ఎటు వెళ్లాలో తెలియక తికమక పడుతున్నామంటూ విచార పోతున్నారు. కంప చెట్లను తొలగించి బోర్డులు మారిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండల కేంద్రం బల్మూరులో రెవెన్యూ ఎంపీడీవో కార్యాలయాల బోర్డుల తీరు పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



## క్రీడలతో శరీర దారుఢ్యం, మానసికోల్లాసం

• డీఎస్పీ ఎన్. లింగయ్య



నవ తెలంగాణ - నారాయణపేట

యువకులు క్రీడలు ఆడటం వల్ల శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడు పోలీసు, ఆర్మీ లాంటి ఉద్యోగాలు సాధించవచ్చు అని డీఎస్పీ ఎన్.లింగయ్య తెలిపారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా నారాయణపేట మండలంలోని అభంగపూర్‌లో యువకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీఎస్పీ, సీఐ శివ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని, డీఎస్పీ, సీఐ కొద్దిసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తి దాయక మన్నారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి స్వామి వివేకానంద అని సమాజాభి వృద్ధి కోసం రామకృష్ణ మఠం స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. యువకులు, విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడలపై మక్కువ చూపాలన్నారు. ఆటలో గెలుపోటములు సహజమని ఓడిపోయిన వారు బాధపడకుండా మళ్లీ ప్రయత్నించి గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింహులు, మాజీ సర్పంచ్ విక్రమ్, వర్ష గ్రామ పెద్దలు, గ్రామ యువకులు బగవంత్, లక్ష్మి కాంత్, రాములు, రమేష్, చెనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వేయు గొంతులు..లక్షల డప్పుల..

## కార్యక్రమానికి జయప్రదం చేయండి



నవ తెలంగాణ - ఊట్కూర్

మాదిగ, మాదిగ ఉపకులాలకు భవిష్యత్ తరాల కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డాక్టర్ డప్పు స్వామి కోరారు. డప్పు స్వామి ఆధ్వర్యంలో వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాకళా ప్రదర్శనలో భాగంగా ఆదివారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో, మండల కేంద్రంలో జరిగిన దండోరా ధూంధాం కళా ప్రదర్శనలో ప్రచార రథం ఊరేగింపుగా డప్పుల చప్పుళ్ల మధ్యలో ఊట్కూరు చెక్ పోస్టు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దండోరా ధూమ్ ధామ్ కళాకారులు డప్పుల చప్పులతో డాన్సులతో ఆటపాటలతో దండోరా ధూమ్ ధామ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జి డప్పు స్వామి హాజరై మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి మాదిగ బిడ్డ ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఎలా ఉందో అదేవిధంగా ఇంటికి ఒక డప్పు కొని స్వచ్ఛందంగా ప్రతి గ్రామం నుంచి 50 డప్పులు తక్కువ కాకుండా ఫిబ్రవరి 7న జరిగే మహాకళ ప్రదర్శన లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాదిగ, జోగినీ వ్యవస్థ నిర్మూలన పోరాట సమితి అధ్యక్షురాలు హాజమ్మ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు డీకే నరసింహ మాదిగ , ఎం ఎస్ పీ జిల్లా సీనియర్ నాయకులు గుర్రాల హనుమంతు మాదిగ , అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కొక్కు శంకర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే నారాయణ , మాజీ ఉప సర్పంచ్ గోపాల్ మాదిగ , ఎం ఈ ఎఫ్ నాయకులు నర్సింగప్ప , ఏ నారాయణ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామచంద్ర మాదిగ , మక్తల్ మండల అధ్యక్షులు భీమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్ మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆర్ హనుమంతు , బక్కి తిమ్మప్ప , దశరథ్, కొండన్‌భరత్ , కళాకారులు చరణ్ మాదిగ , మానస మాదిగ , వీర పాగ , శివకుమార్, రోజా డప్పు కళాకారుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ముల్గర కురుమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే..

• మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి



నవతెలంగాణ - ధన్వాడ

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం అని మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చెన్నా రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ నారాయణ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన కరాటే పోటీలలో గెలుపొందిన వారికి బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. కరాటే నేర్చుకుంటే చదువులో చురుకుదనంతో పాటు శరీరదారుఢ్యం, సమాజంలో గౌరవం, పెద్దలపట్ల గౌరవం ఉంటుందన్నారు. నేను కూడా 14 సంవత్సరాల నుంచి కరాటే కు చేదోడు వాదోడుగా ఉంటూ వారికి సలహాలు సూచనలు ఇస్తూ ఉన్నానని పేర్కొన్నారు. ఈ కరాటే నారాయణపేటలో కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రంలో మన డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ విస్తరించడం హర్షణీ యం అని అన్నారు. ఈ సందర్భంగా కరాటే ఫౌండర్ ఇండియా స్టైల్ చీఫ్ సలాంబిన్ ఉమర్‌ని వారు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ మొహమ్మ సలీం, కరాటే మాస్టర్లు అశోక్, ధర్మ, చాంద్ పాషా, నవీన్, తాయప్ప, శ్రీనివాస్, మాయ, ఫాతిమా, లావణ్య, శ్రీనాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో బిజ్వార్ మహిళలు



నవ తెలంగాణ - ఊట్కూర్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతిలో నిర్వహించిన శ్రీవారి సేవలో మండల పరిధిలోని బిజ్వార్ గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు. తిరుమల శ్రీవారి సేవలో భాగంగా ఐదు రోజుల పాటు ఉదయం మూడు గంటలు, సాయంత్రం మూడు గంటలు మొత్తం రోజుకు 6 గంటలు శ్రీవారికి సేవ చేశారు. శ్రీవారి సేవకు అవకాశం లభించం చాలా ఆనందం కలిగింది మహిళలు పేర్కొన్నారు .కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి భక్తులకు సేవ చేయడం పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటి పద్మమ్మ, సునీత, వసుందర, జయమ్మ సత్యమ్మ నర్మదా, మమత, సుశీలమ్మ, గాల బసిలింగమ్మ, సుజాత, విజయ లక్ష్మి మంజుల, గుర్రం సత్యమ్మ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బస్టాండ్లలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున కొత్త బస్టాండ్ లో ప్రయాణికులను, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బ్యాగులు, విలువైన బంగారు వస్తువులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలని ప్రయాణించేటప్పుడు కొత్త వ్యక్తులు ఏమైనా తిను బండా రాలు ఇస్తే తీసుకోరాదని సూచించారు. కాలనీలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వారి సమాచారం వెంటనే నారాయణపేట పోలీసులకు ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకో వా లని అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం..!

• పల్లె ప్రకృతి వనంలో ఎండిన మొక్కలు
• ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలు
• పట్టించుకోని అధికారులు
• ప్రజాధనం వృథా

నవ తెలంగాణ - ఊట్కూర్

పల్లె ప్రకృతి వనంలో పెంచుతున్న మొక్కలు ఎండిపోయాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేరడంలేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలు ఎండిపోయి గడ్డి ముల్చి కనుమరుగయ్యే ప్రమాదం నెలకొంది. ప్రకృతి వనంలో మొక్కలు నాటి కొంత పెరిగిన తర్వాత వదిలేసామా అన్నట్టుగా మండలంలో ఏర్పడిందని ప్రజలు చర్చించు కుంటున్నారు. లక్షలు వేచించి గత ప్రభుత్వం గ్రామాలలో ప్రకృతి వనాలు ఏర్పడు చేసి వాటిలో మొక్కలు పెంచి అహల్లాదాని పంచాలని ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనంలు ఏర్పాటు చేశారు. మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రకృతి వనాల్లో మొక్కలు కన్నా పిచ్చి మొక్కలు గడ్డి ఎక్కువగా పెరిగి అస్తవ్యస్తంగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ప్రకృతి వనాలు గత ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేశారు. మండలంలో కొన్ని గ్రామాలలో ప్రకృతి వనాలు అలహాదాని పంచుతుంటే మరికొన్ని గ్రామాలలో ప్రకృతి వనంలో గడ్డి పెరగడంతో మొక్కలే కనిపియకుండా పోయాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పల్లెలు అహ్లాదాకరమైన వాతావరణం కల్పించేందుకు పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు చేసింది . వీటిని చూసేవారు ప్రస్తుతం కరువ య్యారని ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలోని వల్లంపల్లి గ్రామ ప్రకృతి వనము పరిశీలిస్తే అధికారుల పనితీరు ఇట్టే అర్థమవుతుంది. పల్లె ప్రకృతి వనంలో పెరిగిన మొక్కలకు నీరు అందిస్తున్న దాఖలాలు కనిపించకపోవడంతో పెరిగిన మొక్కలని ఎండిపోయాయి . రోజులు తరబడి మొక్కలకు నీరు పోయకపోవటంతోనే మొక్కలు ఎండిపోతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు . సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ సిబ్బందికి అప్పగించడం జరిగింది. పల్లె ప్రకృతి వనాల్ని ఎవరు పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పల్లె ప్రకృతి వనాలపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతో మరింత నిర్లక్ష్యంగా మారిందని మండల ప్రజలు విమర్శి స్తున్నారు. జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వల్లంపల్లి గ్రామ పల్లె ప్రకృతి వనం పరిస్థితి ఇలా ఉంటే. మారుమూల గ్రామాలలో ఉన్న పల్లె ప్రకృతి వనాల పరిస్థితి ఏ మేరకు ఉంటుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామం చివరన గతంలో హడావుడిగా పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి ప్రస్తుతం కొంత పెరిగిన మొక్కలకు పూర్తి స్థాయిలో అలానా ఫలానా ఎవరూ చూడకుండా ఉండటంతో గడ్డితో నిండిన మైదానం ప్రాంతంగా మారిపోయిందని విమర్శలు లేకపోలేదు. మొక్కలు దెబ్బతిన్న వాటిలో కొత్త మొక్కలు ఏర్పాటు చేసి ఉంటే కొంతమేరకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పల్లె ప్రకృతి వనం చుట్టూ కంచెలు బోర్డు ఏర్పాటు చేశారు. రోజుల తరబడి పల్లె ప్రకృతి వనం తలుపులు తెరిచిన పరిస్థితిలే కనిపించడం లేదని , దీంతో పల్లె ప్రకృతి వనం గడ్డి పిచ్చిముక్కలతో దర్శనమిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పల్లె ప్రకృతి వనలపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





## స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

• ధర్మ జాగరణ సమితి జిల్లా నాయకులు దొరోల్ల కృష్ణయ్య, జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా



నవ తెలంగాణ - ఊట్కూర్

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ధర్మ జాగరణ సమితి జిల్లా నాయకులు దొరోల్ల కృష్ణయ్య, జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మ జాగరణ సమితి జిల్లా నాయకులు దొరోల్ల కృష్ణయ్య, జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందను ఆదర్శ తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. యువత స్వామీజీ చూపిన మార్గంలో ప్రయాణిస్తే గొప్పవారవుతారన్నారు. ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించుటకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివకుమార్ ,చిన్న నరసిం హ, సీ రమేష్ ,కిష్టప్ప, రాజా గౌడ్ ,గోపాల్ రెడ్డి ,తిరుపతి ,అశోక్ ,వెంకటప్ప, కేశవులు ,రాములు, వడెప్ప,రాజు, చెన్నప్ప ,శ్రీనివాస్, ఆంజనేయులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - క్రిష్ణా

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గ్రామ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని కున్సీ గ్రామంలో ఆదివారం యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు నల్లె నరసప్ప, మ్యాకల్ భీమ్ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పారని వక్తలు పేర్కొన్నారు. యువత చేతుల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు, యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా దేశ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గ్రామ పెద్దలు సిద్దప్ప మాస్టర్, రాంచందర్ మాస్టర్, రుద్రప్ప సౌకరి, పిట్టల చంద్రశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు మ్యాకలి మహాదేవ్, కాంగ్రెస్ నాయకులు నల్లె శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్, జెగ్గిలి హన్మంతు, నల్లె సైబన్న, పిట్టల ధర్మరాయ,జనార్దన్ గౌడ్, సుగురప్ప సౌకరి, మహాదేవప్ప, శరణగౌడ, కుర్వ రాజు,ఉప్పరి శరణప్ప, కట్ల మహాదేవ్,బుగ్గొజీ తదితరులు పాల్గొన్నారు.



## 'కోటకొండ'నుమండలంగా ప్రకటించాలి

• సీపీఐ (ఎంఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎంఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బాల్‌రామ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఏర్పాటు సమయం నుంచి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోటకొండ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదని, జిల్లాల, మండలాల పునర్విభజన కోసం ఏర్పాటు చేసిన కేశవరావు కమిటీకి తమ వినతిని తెలియజేశామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా రాష్ట్ర నాయకత్వానికి వినతి పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. అందరూ మద్దతు తెలిపారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని, కక్షపూరితంగా వ్యవహరించిందని, రాష్ట్రంలో చాలా చిన్న గ్రామాలను మండలాలు చేశారని, అప్పటి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డికి కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయడం ఇష్టం లేక ఏర్పాటు చేయలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినచో కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తామని నారాయణపేట బహిరంగ సభలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తో పాటు మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి లు హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిందని ఇదివరకును కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసే ఊసే లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట బహిరంగ సభలో కోటకొండ గ్రామంతో పాటు గార్లపాడు, కాన్‌కుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అధికారం వచ్చి సంవత్సరం పూర్తయిన మండలాల ఊసే ఎత్తడం లేదని, అన్ని అర్హతలు ఉన్న కోటకొండ, గార్లపాడు, కానుకుర్తి గ్రామాలను మండల కేంద్రాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని పేట జిల్లా కేంద్రంలో జనవరి 16,17,18 తేదీలలో మూడు రోజులపాటు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు, కోటకొండ గ్రామాన్ని మండలంగా కోరుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.మండలంగా ఏర్పాటు చేసేవరకు నిరంతర పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, జిల్లా నాయకులు యాదగిరి, వెంకట్రాములు, హాజీ మలంగ్, పీరు మైనోద్దీన్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

• జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీనా పర్వీన్

నవతెలంగాణ - క్రిష్ణా

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ లను పాటిస్తే ప్రమాదాలు జరగవని నారాయణపేట జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీన పర్వీన్ సూచించారు. ఆదివారం కృష్ణ మండల మండలంలోని తెలంగాణ సరిహద్దు జాతీయ రహదారి167 పై ఉన్న ఆర్టీఏ చెక్పోస్ట్ వద్ద డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు డ్రైవ్ చేసేవారు ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాలను తగ్గించిన వారవుతారని చెప్పారు. రోడ్డుదాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సిగ్నల్ పాటించకపోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు, అలాగే డ్రైవర్లు పరిమితమైన వేగంతో లారీలను, బస్సులను నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, అన్ని పత్రాలను కలిగి ఉండాలని, సురక్షితమైన డ్రైవింగ్ ముఖ్యమన్నారు, ఈ సందర్భంగా డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో డిబిఏ శరత్ కుమార్, సిబ్బంది ఫయాజ్ బాబా పాల్గొన్నారు.



## ముసాయిదా బిల్లును ఉపసంహరించు కోవాలి

• అఖిలభారత ఐక్య రైతు సంఘం

నవతెలంగాణ - నారాయణ పేట

కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి నష్టపరిచే విధంగా ఉన్న నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లులు ఉపసంహరించుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. రాము డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 - 2018 రెండు విడుతలుగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలుచేసి దేశ రైతాంగాన్ని బలోపేతం చేయుటకై రైతులు వ్యవసాయ పంటలకు పెట్టిన పెట్టుబడిపై అదనంగా 50 శాతం కలిపి ధర నిర్ణయించి 2022 నాటికి దేశ రైతాంగాన్ని ఆనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారన్నారు. అనతి కాలంలోనే రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ చట్టాలు తీసుకురావడం జరిగిందని, ఈ చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ను ఏర్పాటు చేసుకొని ఢిల్లీ నలుమూలల 13 నెలల పాటు

పెద్ద ఎత్తున రైతు ఉద్యమం నిర్వహించి దేశ రాజధాని ఢిల్లీని రైతు సంఘం దిగ్బంధం చేయడం జరిగిందని, దీనికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్తూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మళ్లీ అవే పాత చట్టాలను రూపం మార్చి అమలు చేయడం కోసం నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకురావడం కోసం ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టడం దాంట్లో భాగమేనని అన్నారు. జనవరి 13న ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ, సంయుక్త కిసాన్ మోర్చా

పిలుపులో భాగంగా నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లు పత్రాలను దహనం చేయాలని రైతంగానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎఐయుకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి కొండ నరసింహులు, నారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌ఓసీ అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని నాగరదొడ్డి గ్రామనికి చెందిన రాధమ్మ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.1.50 లక్షల ఎల్ఓసీ లెటర్‌ను గద్వాల జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ మురళి నాయ కులు తూం కృష్ణ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

• రక్తదాతలు




నవతెలంగాణ - గట్టు

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రక్తదానం చేసిన బొయల గూడెం నాగరాజు,. వెంకటేష్,శేఖర్ గౌడ్, తిమ్మప్పలు కోరారు . స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గట్టు మండలం మండల పరిధిలోని బలిగెర గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వారు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయ డం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయన్నారు.ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. జిల్లాలో రక్తం కొరత తీరా లంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయంపై..
## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

• జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బసవరాజ్



నవతెలంగాణ - గట్టు

భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడీని బీఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అంగ డి బస్వరాజు ఖండించారు. ప్రజాస్వా మ్యంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కోసం అమ లు చేయకపోవడంతో ప్రశ్నించిన ప్రధాన ప్రతి పక్షంగా బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టడంతో కాంగ్రెస్ నాయ కులు గుండాలుగా వ్యవహరించి పార్టీ కార్యాల యం లోకి ప్రవేశించి కార్యాలయాన్ని అందులో ఉన్న ఫర్నిచర్ , సామాన్లను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని, బీఆర్ఎస్ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటు ందని అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అలాగే ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరని, ఈదాడిని పిరికిపంద చర్యగాఅభివర్ణించారు. బీఆర్ఎస్ కార్య కర్తలు, నాయకుల జోలికి వస్తే ఊరుకో బోమని హెచ్చరిం చారు. బీఆర్ ఎస్ కార్యాల యంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినం గా చర్యలు తీసుకో వాలని, కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇళ్లు గుల్లకాకుండా ఉండాలంటే..
## జాగ్రత్తలు తప్పనిసరి : ఎస్ఐ



నవతెలంగాణ - గట్టు

ఇళ్లు గుల్లవకుండా ఉండాలంటే.. జాగ్రత్తలు తప్పనిసరి అని ఎస్ఐ కేటీ మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగకు సెలవు లుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుం టారని, ఇదే అదనుగా దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమ త్తంగా ఉండాలని, ముంద స్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నా మని పేర్కొన్నారు.సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ఉద్యోగం, ఉపాధికి తాత్కాలికంగా ఎక్కడెక్కడో ఉన్నవారు ఇళ్లకు తాళం వేసి తమతమ సొంత గ్రామాలకు వెళు న్నామన్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దని, స్టేటస్‌లు కూడా పెట్టుకోవద్దని సూచించారు. డోర్లకు తాళం వేయడమే కాకుండా సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు తాము ఇంటికి తాళం వేసి ఊరెళుతున్నట్ లు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీమీ ఇళ్లల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ఉంటే ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో సీసీ కెమెరాల్లో చూసుకుంటూ ఉండాలని సూచించారు. ఊరెళ్లే వారు తమ ఇంటిని కనిపెట్టి ఉండాలని, ఇరుగు పొరుగు వారికి చెప్పి ఉంచాలని, బయటి ఊళ్లో ఉన్నన్ని రోజులూ పక్కింటి వారికి అప్పుడప్పుడూ ఫోన్‌లు చేస్తూ వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకో వడంమంచిదని పోలీ సులు సూచిస్తున్నారు. ఇంట్లోని కుటుంబ సభ్యులు ఊరెళ్లగా ఇంట్లో మిగిలిన మహిళలు, వృద్ధుల వద్దకు సమాచారం తెలుసు కోవాలంటూ అపరిచితులె వరైనా వస్తే వారిని నమ్మవద్దన్నారు. దొంగతనాల నియంత్రణకు కాలనీల వారీగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసు శాఖ సూచిస్తోంది. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే ముందు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరి ంచాలని కోరారు. అనుమా నాస్పద వ్యక్తుల కదలికల గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రది ంచాలని, డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తేనేటీ విందులో.. బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కే.టీ.దొడ్డి మండలం తూర్పు తండా,ఇర్కిచేడు గ్రామంలో జరిగిన జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందులో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ,బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విందును స్వీకరించారు. ఈ సంద ర్భంగా బాసు హనుమంతు నాయుడును వారు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోనేష్, నందిన్నె మహదేవ్, వెంకటేష్ నాయుడు, రాములు, తిరుమలేష్,గంగాధర్, రవీందర్, అంజనేయులు, అంజి నాయక్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకోవడంతో పాటు డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు... ఇందుకు సంబం ధించి వివరాలు ఇలా ఉన్నాయి..గద్వాల మండల పరిధిలోని గొనుపాడు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా గద్వాల పట్టణంలోని నవరంగ్ థియేటర్ వైపునకు ఇసుకను తరలించేందుకు వస్తుం డగా సుంకులమ్మ మెట్టు సమీపంలో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగింది.. దీంతో డ్రైవర్ మద్దిలేటి, యజమాని కర్రెప్పలపై కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగింది.

# స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

• బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తిని యువతరం స్వీకరించాలని , ఉక్కు నరాలు కలిగిన యువతరం ఈ దేశానికి కావాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని, ఈ దేశాన్ని యువతరమే ఏలాలని కోరుకున్న వ్యక్తి మత సామరస్యాన్ని పాటిస్తూ ఈ దేశ గొప్పతనాన్ని, అవునత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి స్వామి వివేకానంద అని, వివేకానంద ఆయన మేధో సంపత్తిని ఆయన యువకులకు ఇచ్చిన స్ఫూర్తిని గమనించి ప్రభుత్వం నేషనల్ యూత్ డేని పాటిస్తున్నారన్నారు. అంటే యువతరమే దేశానికి దిక్సూచి కావాలని, వెన్నెముకగా పనిచేయాలని సచ్చుబడిన ఆలోచనలతో, ఆచరణతో ఉండరాదని అన్నారు. అచంచ లమైన దీక్షతో తనను తాను కాపాడుకుంటూ ఇతరులని సమాజాన్ని పునర్ నిర్మించాలని కోరుకున్న గొప్ప ఆధ్యాత్మిక నాయకులు స్వామి వివేకానంద అని అన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరా లను అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ నాయకులు మాజ్, మాధవ్, నరేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో విశ్వహి ందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనం తరం బాలు మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతం చేయ డమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగా, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి ఆయనకి ఉంద న్నారు. గురువు కోరిక మేరకు.. అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారన్నారు. భారత దేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని, ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకా నంద అని, ఆయన వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజా నీకం బ్రహ్మరథం పట్టిందన్నారు. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారన్నారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి వివేకానంద అని, తూర్పు దేశాల తత్త్వమును చికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్)లో 1893లో ప్రవేశ పెట్టాడని అన్నారు. చికాగోలోను, అమెరికాలోని తదితర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొ న్నారన్నారు. తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి , భారత యువతకు దిశా నిర్దేశం చేశారన్నారు. ముప్పై తొమ్మిది ఏళ్ల వయసులోనే మరణించాడని, అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన



జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మం డల విశ్వహిందూ పరిషత్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ పట్టణంలో వివేకనంద యూత్ ఆధ్వ ర్యంలో ఆదివారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విజ యుడు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 80 మందికి పైగా దాతలు రక్తదానం చేశారు. అనం తరం మండల స్థాయిలో ఉపన్యాస పోటీల విజేత లకు బహుమతులను ప్రదానం చేశారు.

బస్టాండ్ సమీపంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ, మెడికల్ క్యాంప్‌లను వీఎస్ టి కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ పట్టణ నాయకులు మోహన్ రెడ్డి, పోలీస్ చిన్నయ్య, జితేందర్ గౌడ్, యూత్ సభ్యులు బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ప్రభుత్వ గురుకులాల్లో చేరండి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులై విజేతలుగా నిలువాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశ పరీక్షల -2025 ధరఖాస్తు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఉచిత విద్యలో తెలంగాణ రాష్ట్ర గురుకులాలు నాణ్యమైన విద్యను అందించడంలో మొదటి స్థానంలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గురుకులాలు విద్యార్థుల భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దడంలో ముందు న్నాయని తెలిపారు.గురుకులాలు పేద విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉన్నత ఉద్యోగులను తయారు చేస్తున్నాయని తెలిపారు.దేశంలోని ఏ ఒక్క రాష్ట్రము కూడా ఇంతటి సదుపాయాలతో కూడిన వసతి గృహాలను ఇవ్వట్లేదని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును ఉన్నంతంగా మార్చడం కోసం గురు కులాలను సద్వినియోగం చేసుకొవాలని సూచిం చారు. సర్టిఫికెట్ సత్వర జారీ కోసం జిల్లా కలెక్టరెట్లో సహాయ కేంద్రం ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ: 01-02-2025, పరీక్ష తేదీ: 23-02-2025. (2025-2026 విద్యా సంవ త్సరం- ఇంగ్లీష్ మీడియం) tgcet. cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దర ఖాస్తు సమర్పించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకు లాల్లో 5వ తరగతులలో ప్రవేశాలు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6నుండి 9వ తరగతులలో ప్రవే శాలు. గౌలిదొడ్డి, అలుగునూరు లలో 9వ తరగ తిలో ప్రవే శాలు. ఖమ్మం, పరిగి లలో 8వ తరగతి ప్రవేశాలు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశాలు ఉంటాయని తెలిపారు.కులము, ఆదా యం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ , ఫోటో దర ఖాస్తుకు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక మం లో మాజీ ట్రిబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ అధికారి రామాం జనేయులు, వివిధ పాఠ శాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'యువతకు ఆదర్శం స్వామివివేకానంద'



నవతెలంగాణ-ఊరుకొండ

చిన్న వయసులోని ప్రపంచంలో భారత దేశ గొప్పతనాన్ని.. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియచెప్పిన స్వామి వివేకానంద భారత దేశ యువతకు ఆదర్శప్రాయుడని మాజీ సర్పంచ్, నవభారతి అసోసియేషన్ అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారిపై ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద నవభారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్క రించుకొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ, కరాటే అసోసియేషన్ అధ్యక్షులు చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, మాజీ కో-ఆప్షన్ నెంబర్ ఖలీల్ పాషా, మహబూబ్‌నగర్ పార్టీ కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, ఊరుకొండ గ్రామ టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ గౌడ్, బ్రహ్మాచారి, సందీప్ కుమార్, కొండం సురేష్, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, మానీకంఠం, నరసింహ, కొమ్ము శ్రీను, రాచకొండ గోపి, బండి మల్లేష్, పోలె ఆంజనేయులు, హరీష్, జగదీష్ గౌడ్, శివారెడ్డిర బక్క శ్రీను, శివ, ప్రసన్నకుమార్, అఖిలేష్ యువకులు పాల్గొన్నారు.

**తెలకపల్లి :** భవిష్యత్ తరాలకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు దేశానికి అందించిన ఆదర్శాలు అని వక్తలు, వివిధ పార్టీల నాయకులు క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన బృందం సభ్యులు, క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు, యువకులు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి :** ప్రపంచ యువశక్తిని జాగృతపరుస్తూ కార్యోన్ముఖులను చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలను మల్లేశ్వర గ్రామంలో పెద్దమ్మ గుడి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మధుగం నరసింహ యాదవ్, గ్రామ యువకులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ - మల్దకల్

సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియో జకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్ర ంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, మధుసూదన్ బాబు, అమర వాయి కృష్ణారెడ్డి,అల్వాల రాజశేఖర్ రెడ్డి, డీ.ఆర్.శ్రీధర్, పాతపాలెం ఆనంద్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్ష,కార్యదర్శిలు ఆర్.తిరుమలేష్, కేఎంఆర్ యేసు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ఖాలీం, మహేష్, శెట్టి ఆత్మకూరు కృష్ణయ్య గౌడ్, చింతరేవుల సురేష్, తుంకుంట కృష్ణయ్య గౌడ్, వడ్డే కృష్ణ, దౌలన్న సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీదొడ్డి నుంచి తిరుపతికి పాదయాత్ర



నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి గ్రామానికి చెందిన భక్తబృందం ఆదివారం తిరుపతికి పాదయా త్రగా బయల్దేరారు. కేటీదొడ్డి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతికి పాదయాత్రను గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం కేటీదొడ్డి గ్రామానికి చెందిన భక్త బృందం పాదయాత్రగా బయలుదేరి, తిరుమల తిరుపతి లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తమ ముక్కు చెల్లించుకుంటారని అన్నారు. అందరూ క్షేమంగా వెళ్లి క్షేమంగా తిరిగి రావాలని మార్కెట్ యార్డు చైర్మన్ కోరారు. పాదయాత్రగా వెళ్లిన వారిలో :నారాయణ రాఘ వేంద్ర శెట్టి, రంగస్వామి, ఆంజనేయులు, శ్రీకాంత్, గోవింద్, నర్సింహులు, నవీన్, మల్లేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉరు కుందు, యుగేందర్ గౌడ్, వీరేష్ వెంకన్న గౌడు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రానికి చెందిన గుంపాల అంజనేయులు అనారో గ్యంతో మృతి చెందాడు. దీంతో పెద్ద దిక్కు కోల్పోయిన బాధిత కుటుంబానికి ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్ రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇంటి యజమానిని కోల్పోయి తీవ్ర మనోవేధనతో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం కల్పించి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ సంఘం జిల్లా మాజీ కన్వీనర్ మంగి విజయ్, వసంతాపూర్ మాజీ సర్పంచ్ బుచ్చన్న, మంగి విల్సన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు కరిగళ ధశరథం, నాగేంద్రం, సుధాకర్, మంగి రాజు తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ-వెల్దండ

మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామానికి చెందిన పకడి పెంట య్య అనారోగ్యంతో శని వారం మృతి చెందారు. పెం టయ్య కుటుం బానికి కాంగ్రెస్ నాయ కులు, జీయగూడ యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల శ్రీనివాస్ యాదవ్ మృతుని కుటుంబానికి అంద జేశారు. పార్టీ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

## యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో మెరుగు పర్చుకోవాలి

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన కాముని పల్లి శేఖర్ రెడ్డి తన తల్లిదండ్రులు,అన్న పేరుతో యన్మంగండ్ల గ్రామంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి.సందర్భంగా స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి వారికి క్రీడలు ఏర్పాటు చేసి మొదటి రెండవ మూడవ బహుమతులు ప్రదానం చేయనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో మెరుగు పర్చుకోవాలని తమవంతు సహకారం అందించి చేయూత నివ్వాలి అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు క్రీడాకారులు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని ఐక్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో యన్మంగండ్ల గ్రామపెద్దలు తెలుగు లక్ష్మయ్య ఉపాధ్యాయులు రాములు ,ఇదాయత్ జమీర్ ,రాంచంద్రయ్య ,హన్మంతు, వెంకటయ్య, రఘువీర్ ,ఆశన్న, నర్సింహులు పాల్గొన్నారు.

## బెల్టుల ప్రధానోత్సవం



నవతెలంగాణ- మక్తల్

మక్తల్ మండలం లోని జక్లేర్ లో డ్రిగన్ షోటొ ఖాన్ కరాటే స్పోర్ట్స్ నిర్వహించినటువంటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా పి.సి.సి.ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ రెడ్డి హజరై మాట్లాడుతూ జక్లేర్ ప్రాంతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ టెస్ట్ ను నిర్వహించారు. చిన్నారు చేసినటువంటి కటాస్, కుమ్మిటి, జూడో లను చూసి వారు ఆనందించారు ఇలాంటి సాహసాలు చేస్తుంటే టీవీలోనే చూశాను కానీ నిజంగా కరాటే చిన్నారులు చాలా చక్కని సహాసాలు చేస్తున్నారు అన్నారు ఈ కరాటే నేర్చుకోవడం సమాజంలో గౌరవం పెద్దలపట్ల మర్యాద క్రమశిక్షణ శారీరక దృఢత్వం తో పాటు చదువులో జ్ఞాపకశక్తి, చురుకుదనం ఉంటుందన్నారు. ఇంతటి పెద్ద సమాజాన్ని నిర్మించిన కరాటే వ్యవస్థాపకులు అయినటువంటి సలాం బిన్ ఉమర్ ,షేక్ అబ్దుల్ సలాం, చీఫ్ ఎగ్జామినర్ సి.అంబరీష్ లను వారు అభినందించారు అదేవిధంగా జక్లేర్లో నిర్వహించి నటువంటి ఈ బెల్ టెస్ట్ లో జక్లేర్ ప్రాంతా విద్యార్థులు పాల్గొని అన్నింటిలో కూడా విజయాల సాధించాలని వారు తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులను తయారు చేస్తున్నటువంటి కరాటే మాస్టర్ శేఖర్, వెంకటేశ్, అర్భత్, మోసిన్, మరియు కరాటే మాస్టర్లను వారు అభినందించారు అనంతరం ఈ కార్యక్రమంలో కరాటే వైస్ ప్రెసిడెంట్ అంజన్న ప్రసాద్, సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, ఎగ్జామినర్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ సలీం, కరాటే మాస్టర్లు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ మహమ్మదాబాద్

విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ల పై దుర్భాసలాడిన వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని నంచర్ల గ్రామం గొడవ జరుగుతుందన్నారు. 100 కు ఫోన్ చేయగా బ్లూ కోల్ట్ విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య,నర్సింహులు అనే కానిస్టేబుల్ లు100 డయల్ కాల్ కు అటెండ్ అయ్యి నచ్చచెప్పుతుండగా గ్రామానికి చెందిన మున్నూరు చంద్రుడు అనే వ్యక్తి అనే వ్యక్తి వీధిలో ఉన్న కానిస్టేబుల్ లను దుర్భసలాడినందుకు,విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### ఆపదలో ఉన్నవారికి అండగ నిలబడతా..

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడతానని టిఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల పెద్దరాములు(55) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. సొంతంగా 5వేల ఆర్థిక సహాయం భార్య చిట్టెమ్మ, కుమారుడు శివరాజేష్ కు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగయ్య, సాయిలు, నరేష్, వెంకట్ స్వామి గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండానే ఎగరాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండానే ఎగరాలని వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాక సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ జన సభలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ బ్రాహ్మణ కాంగ్రెస్ పార్టీయె అఖండ విజయం సాధించాలని ఆయన అన్నారు. మన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ మన ఎంపీ కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అని అంటూ గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు అహర్నిశలు పనిచేసే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఒబేదుల్ల కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## స్వామి వివేకానంద జయంతి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి వెళు న్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తిమ్మాజిపేట మండల కేంద్రంలో వున్నా స్వామి వివేకానంద విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి ఎంపీ మల్లు రవి తో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను జూపల్లి కృష్ణారావు యువసేన గ్రామ యువ నాయకులు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు శివరాజేశ్వరరావు తో పాటు గ్రామ మాజీ ఎంపీటీసీ నారాయణరావు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్.కొత్తపేట అర్జున్ సాగర్.కుందేళ్ళ నగేష్. ఎస్ డిల్లేం ఆంజనేయులు.రమణా.వడ్డే సత్యం.బోయ రాజు.ఎస్ శేఖర్.రాజశేఖర్. సతీష్ తదితరులు ఉన్నారు.



### జలాశయం ఎత్తు తగ్గించి..ముంపు గ్రామాన్ని కాపాడండి..

- కల్వకుర్తి ఎమ్మెల్యేని కలిసిన ఎర్రవల్లి
- గోకారం జలాశయం భూనిర్వాసితులు..

నవతెలంగాణ- వెల్దండ



డిండి ఎత్తిపోతల పథకం లో బాగంగా నిర్మిస్తున్న ఎర్రవల్లి - గోకారం జలాశయంలో ఎత్తు తగ్గించి ముంపు గ్రామాలైన ఎర్రవల్లి , ఎర్రవల్లి తాండా లు కాపాడాలని కోరుతూ గ్రామస్తులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డిని కలిశారు. ఆదివారం గుండాల దేవాలయం వద్ద అభివృద్ధి పనుల శంకుస్థాపనకు చేసిన ఎమ్మెల్యేను గ్రామస్తులు కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. జలాశయం , పంపు ప్రజల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యేగా తన కర్తవ్యం నిర్వర్తించిన ఎమ్మెల్యేకు గ్రామసలు కృతజ్ఞతలు తెలిపారు. గత శుక్రవారం పెండింగ్ భూ నష్టపరిహారం నిధులు రైతుల ఖాతాలోపడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని , రైతుల ఆందోళనను తగ్గించే విధంగా జలాశయం ఎత్తు తగ్గించి నిర్వాసితులను కాపాడాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. గ్రామస్తుల సమస్యలపై పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి, దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ ,బలరాం , సంజీవ, దేవేందర్ , రాజు , శ్రీను, భాస్కర్, మల్లేష్ పాల్గొన్నారు.

## అక్రమ రవాణా బియ్యం పట్టివేత

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో శనివారం తెల్లవారుజామున గాంధీ చౌక్ నందు పెట్రోల్ నిర్వహిస్తున్న పోలీసులు అక్రమంగా తరలిస్తున్న బియ్యం వాహనాన్ని పట్టుకున్నారు. అందులో దాదాపు 18 బియ్యం సంచులు ఉన్నాయి. అట్టి వాహనాన్ని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు ఉంచారు. ఇట్టి విషయంపై రెవెన్యూ, టాస్క్ ఫోర్స్ సిబ్బందికి తెలియజేసినట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు. వారు వచ్చి చూసి పంచనామా నిర్వహించే అవకాశం ఉన్నట్టు ఆయన తెలిపారు.

**స్పందించని రెవెన్యూ ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది.**

గత రెండు రోజులుగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో పట్టుబడిన అక్రమ రవాణా బియ్యంకు సంబంధించి రెవెన్యూ అధికారులకు తెలియజేయగా ఆత్మకూర్ పోలీసులు తెలియ జేయగా ఆదివారం వరకు ఎవరు రాకపోవడంతో పోలీస్ స్టేషన్ నందు వాహనం



నిలుచుకుని ఉంది.